అనువాదకథ

# మునిగి మరణించిన అతిలోక సుందరుడు

**మూలం: గాబ్రియేల్ గార్సియా మార్క్వెజ్**

**అనువాదం: ఎ.వి. రెడ్డిశాస్త్రి**

**నల్లగా, అస్పష్టంగా, ఉబ్బెత్తుగా సముద్రం మీంచి తేలుకుంటూ వస్తున్న వస్తువుని చూసి- శత్రునౌక అనుకున్నారు పిల్లలు. అయితే- దానికి జండాలుగాని, తెరచాపలుగాని లేకపోవడంతో- అది తిమింగలం అయి వుంటుందని భావించేరు. తీరా వొడ్డుకి కొట్టుకొచ్చింతర్వాత- సముద్రపు మొక్కలూ, చేపల పొలుసులూ తొలగించి చూస్తే- అది సముద్రంలో మునిగి చనిపోయిన మనిషి శవం అని తేలింది.**

ఇక ఆ శవంతో రోజల్లా ఆడుకున్నారు పిల్లలు. ఇసకలో పాతేస్తు వుండడం, దాన్ని మళ్లీ బయిటకి తీస్తుండడం- యిదీ వాళ్ల ఆట. ఇంతలో ఎవరో ఈ దృశ్యం చూసి, గ్రామంలోకి వెళ్లి, ఈ సంచలన వార్తని అందరికీ తెలియచేశారు.

సమీపంలో వున్న ఇంటి దగ్గరికి మోసుకెళ్లేరు శవాన్ని. చచ్చిపోయిన ఏ మనిషీ యింత బరువులేడే అని అనుకున్నారు మోసినవాళ్లు. చచ్చిన గుర్రమంత బరువున్నాడనుకున్నారు. సముద్రంలో చాలా రోజులుగా తేలుతూ వుండి వుంటాడు. అంచేత నీరు ఎముకల్లోకి కూడా చొచ్చుకుపోయి వుంటుంది. అందుకే ఇంత బరువున్నాడని వాళ్లలో వాళ్లు అనుకున్నారు. నేల మీద పడుక్కోబెట్టాక తెలిసింది- అతగాడు అందరికంటే పొడవైనవాడని. ఇంట్లో పడుక్కోబెట్టాలంటే, అతని పొడుక్కి సరిపోయేంత జాగావే లేదు. నీట్లో మునిగి చనిపోయిన తర్వాత కొంతమంది మనుషులు పొడవు పెరిగే అవకాశం వుంది. అలాటిదేదో జరిగివుంటుంది ఇతగాడి విషయంలో అని అంతా అనుకున్నారు. అతగాడు సముద్రపు వాసన కొడుతున్నాడు. అతని ఆకారం పూర్తిగా చూసింతర్వాతనే అనిపిస్తుంది ఎవరికేనా- అది మనిషి కళేబరఁవేనని. ఎంచేతంటే ఆ కళేబరమంతా బురత్తోనీ, చేపల పొలుసుతోనీ నిండిపోయి వుంది.

ముఖాన్ని పూర్తిగా శుభ్రపరచనవసరం లేకుండానే వాళ్లకి తెలిసిపోయింది అతగాడెవరో అపరిచిత వ్యక్తి అని. గ్రామం అంతా కలిపి- ఓ ఇరవై యిళ్లుంటాయి. అన్నీ కలపతో తయారయిన యిళ్లే. రాళ్లు రప్పలతో నిండివున్న ఆవరణ స్థలాలు. ఎక్కడా పువ్వులు, మొక్కలూ కనిపించవు. ఎడారిలా విస్తరించివున్న కొండల మీద, గుట్టల మీదనే ఇళ్లన్నీ వున్నాయి. నేల జాగా ఎంత తక్కువగా వుంటుందంటే, గట్టిగా గాలి వీచి ఎక్కడ తమ పిల్లలు గుట్టల మీంచి సముద్రంలోకి ఎగిరిపోతారోనని నిత్యం బెంగపడిపోతూ వుంటారు తల్లులంతా.

అయితే సముద్రం మాత్రం ఎంతో ప్రశాంతంగా, నిండుగా, ఔదార్యంగా కనిపిస్తూ వుంటుంది. ఆ వూరి జనాభా అంతా ఓ పడవలో పట్టేస్తారు. అంచేతనే- మునిగి చనిపోయిన వ్యక్తిని చూడగానే, అంతా చుట్టూ చూసుకున్నారు- అందరం వున్నామా లేదా అనే సంగతిని రూఢి చేసుకోడానికి. ఆ వేళ రాత్రి ఎవరూ చేపల వేటకి వెళ్లలేదు. చుట్టుపక్కల గ్రామాల్లో ఎవరేనా మనిషి కనపడకుండా పోయేడా అనే భోగట్టా తెలుసుకోడం కోసం- మగాళ్లంతా బయలుదేరి వెళ్లేరు. ఆడవాళ్లంతా చచ్చిపోయినవాడిని కనిపెట్టుకొని గ్రామంలోనే వుండిపోయేరు. గట్టిదుబ్బులు పట్టుకొని- చచ్చిపోయినవాడి పంటికి అట్టలా అంటుకుపోయివున్న మట్టినంతట్నీ జాగ్రత్తగా ఊడ్చేరు అతగాడి జుత్తులో అతుక్కుపోయిన చిన్న చిన్న గులకరాళ్లని ఏరి తీసేశారు. చేపల్ని గీసి పొలుసుల్ని వూడదియ్యాడానికి వుపయోగించే కత్తుల్ని పట్టుకొని, అతగాడి వంటికి అంటుకున్న మట్టినంతట్నీ వూడదీశారు. అలా గీస్తున్నప్పుడు వాళ్లకి అర్థమయింది- అతని వంటికి అంతుకున్న మట్టి ఏదో దూర ప్రాంతంలో వున్న సముద్రపు మన్ను అయివుంటుందని. పగడాల దీవుల నుండీ,





**అతగాడు పొలాల్లో పని చేస్తుంటే, నీటిబుగ్గలు వాటంతట అవే బయటికి తన్నుకొని వచ్చేసి వుండేవి. రాళ్లగుట్టల మీద కూడా అతగాడు పూల మొక్కల్ని మొలిపించగలిగి వుండే వాడు. ఈ రకమైన ఆలోచనలు పూర్తయాక, తమ తమ భర్తల్ని అతగాడితో సరిపోల్చి చూసుకున్నారు. అతగాడు ఒక్క రాత్రిలో ఇవ్వగలిగిన ఆనందం- తమ తమ భర్తలు జీవితాంతం కృషి చేసినా ఇవ్వలేరని తేల్చుకున్నారు.**

చిక్కుముడుల సముద్రాల నుంచీ కొట్టుకొచ్చినవాడి మాదిరి, అతగాడి బట్టలన్నీ చిరిగిపోయి వున్నాయి. అతగాడు మృత్యువుని చాలా హోదాగా స్వీకరించిన మనిషిలా అనిపించింది వాళ్లకి. ఎంచే తనంటే, సముద్రంలో మునిగి చనిపోయిన చాలామంది మనుషుల ముఖాల్లో కనిపించే ఆందోళనా, 'నన్ను రక్షించండి బాబోయ్ నేను ఒంటరివాడ్ని' అన్న దయనీయమైన వేడికోలు లాంటి భావాలు అతని ముఖంలో కనపడలేదు. అతగాడ్ని పూర్తిగా శుభ్రం చేశాక గాని వాళ్లకి అవగతం కాలేదు అతను ఏ రకమైన మనిషో. అవగతం అయినాక, ఆశ్చర్యంతో వూపిరి సలపకుండా అయిపోయింది. ఇంతవరకూ వాళ్లు ఎన్నడూ చూసి వుండనంత బలమైన మనిషి అతగాడు. అదొక్కటే కాదు- అతనివైపే తదేకంగా చూస్తూ వున్నప్పటికి, వాళ్ల వూహాలకి ఏమాత్రం అందడం లేదు అతగాడు.

అతన్ని పడుక్కోబెట్టడానికి అవసరమయేటంత పెద్ద మంచం కూడా దొరకలేదు ఆ వూర్లో. ఒక రాత్రల్లా శవ జాగరణ చెయ్యవలసి వచ్చింది. కాని ఆ రాత్రంతా అతగాడి శవాన్ని పడుక్కోబెట్టడానికి, అతని బరువుని కాయడానికి అనువైన టేబులు కూడా దొరకలేదు. ఆ వూర్లో వున్న అత్యంత పొడగరి అనుకున్న మనిషి తాలూకా పేంటు కూడా అతనికి సరిపోలేదు. బాగా బలిసి వున్నాడనుకున్న వ్యక్తి తాలూకా చొక్కా కూడా అతనికి సరిపోలేదు. అతిపెద్ద పాదాలు వున్నవాడి జోళ్లు కూడా అతడి పాదాలకు సరిపోలేదు.

అతగాడి పెద్ద ఆకారం, అతగాడి అందం చూసి ముగ్ధులైపోయారు స్త్రీలంతా. దాంతో అతగాడికి సరిపోయే పేంటు తయారు చెయ్యాలని సంకల్పించారు- తెరచాప గుడ్డల్ని వుపయోగించి. దాంతోపాటుగా ఓ షర్టుని కూడా తయారుచెయ్యాలని నిర్ణయించేరు. ఇలా బట్టలు తొడగ్గలిగితేనే, చావులో కూడా అతగాడు తన హోదా నిలబెట్టుకుంటాడని వాళ్ల ఆశ. చుట్టూ కూర్చొని, కుట్టుపని చేస్తూ, మధ్య మధ్యని శవాన్ని చూస్తుంటే- వాళ్లకి అనిపించింది- సముద్రం ఇంత కలకలంగా, గాలి ఇంత నిశ్చలంతా ఇంతకు మునుపు ఎన్నడూ లేవే అని. ఈ మార్పుకీ, చనిపోయిన వ్యక్తికీ ఏదో సంబంధం వుండి వుంటుంది. ఇలాటి అద్భుతమైన వ్యక్తే గనక తమ గ్రామంలో వుండి వున్నట్లయితే, అతని ఇల్లు విశాలమైన ద్వారాలు, ఎత్తుగా పైకప్పు, బలంగా గట్టిగా వుండే గచ్చులు, వీటితో ఎంత బాగుండి వుండేదో కదా అని అనుకున్నారు.

అతగాడి మంచం ఓ చిన్న సైజు ఓడచట్రంలా వుండి వుంటుంది అనుకున్నారు. అతగాడి అధికార దర్పం ఎంత ప్రచండంగా వుండి వుండేదంటే, సముద్రంలో వున్న చేపల్ని పేర్లు పెట్టి పిలిచి మరీ బయటికి తీయగలిగి వుండి వుండేవాడని అనిపించింది. అతగాడు పొలాల్లో పని చేస్తుంటే, నీటిబుగ్గలు వాటంతట అవే బయటికి తన్నుకొని వచ్చేసి వుండేవి. రాళ్లగుట్టల మీద కూడా అతగాడు పూల మొక్కల్ని మొలిపించగలిగి వుండేవాడు. ఈ రకమైన ఆలోచనలు పూర్తయాక, తమ తమ భర్తల్ని అతగాడితో సరిపోల్చి చూసుకున్నారు. అతగాడు ఒక్క రాత్రిలో ఇవ్వగలిగిన ఆనందం- తమ తమ భర్తలు జీవితాంతం కృషి చేసినా ఇవ్వలేరని తేల్చుకున్నారు. అతన్తో పోలిస్తే తమ భర్తలంతా ఎంతో బలహీనంగానూ,


చాలా అల్పంగానూ, ఎందుకూ పనికిరానివాళ్లుగానూ అనిపించింది. దాంతో భర్తల్ని ఊహాల్లోంచి తరిమేశారు.

ఈ విధంగా చనిపోయిన వ్యక్తి గురించి రకరకాల అద్భుతాలని ఊహించుకుంటున్న సమయంలో, అక్కడ వున్న వాళ్లందరికీ వయసులో పెద్దదైన స్త్రీ- తన వయసుకి నప్పే విధంగా- మునిగిపోయిన వ్యక్తి మీద ప్రేమాభిమానాలకి బదులు ఎంతో జాలి కనపరుస్తూ, నిట్టూరుస్తూ అంది 'ఇతగాడి ముఖం Esteaban అనే వ్యక్తి ముఖంలా వుంది కదూ' అని.

అక్కడున్నవాళ్లంతా మళ్లా మరొకసారి అతని మొఖంవైపు చూసి, నిర్ధారించుకున్నారు-

అతగాడికి Esteaban అనే పేరు తప్పితే మరో పేరు వుండడానికి అవకాశం లేదని.

అయితే, వాళ్లలాగే దృఢమైన అభిప్రాయాలు వున్న చిన్నవయసు వాళ్లు మాత్రం వేరే రకంగా భావించేరు. అతగాడికి బట్టలు తొడిగి, మంచి లెదర్‌బూట్సు వేసి, పువ్వుల మీద పడుక్కోబెట్టేక- అతని పేరు Lautaro- లవటరో- అయివుండాలని కొన్ని గంటలపాటు పట్టుపట్టి కూర్చున్నారు. కాని అది అనవసరమైన భ్రమ అని తేలిపోయింది. కేన్వాసుగుడ్డ సరిపోకపోవడం వల్ల, అస్తవ్యస్తంగా తయారైన పేంటు, అతనికి మరీ ఇరుకుగా తయారయింది. అతని గుండె దృఢత్వం ఎలా వుందంటే, అతనికి తొడిగిన షర్టు గుండీలు టపటపా తెగిపోయాయి.



అతగాడు బతికి వున్నపుడు ఎలా ప్రవర్తించి వుంటాడూ అన్నది ఊహించసాగేరు. తలుపులు, ద్వారాలు దాటడానికి అడ్డుగా తిరిగి వెళ్లవలసిన స్థితి ఎదురై వుంటుంది. దూలాలకి తగిలి తల చాలాసార్లు బొప్పికట్టి వుండాలి. ఎవర్నేనా చూడ్డానికి వెళితే, కూర్చోడానికి తగిన కుర్చీ దొరక్క, నిలబడే వుండవలసిన స్థితి ఎదురై వుంటుంది.

అర్ధరాత్రి దాటేక సముద్రంగాలి వేస్తున్న ఈలలు ఆగిపోయేయి. సముద్రం బుధవారపు నిద్రలోకి జారుకుంటున్నట్టుగా అనిపించింది. ఇంకా అంతదాకా అనుమానాలు ఎవరికేనా వుంటే, వాటినన్నిటినీ అణిచివేసింది సముద్రం. నిశ్చయంగా అతను ఎస్టెబానే! అతనికి దుస్తులు తొడిగి, అతని జుట్టు దువ్వి, అతని గోళ్లు కత్తిరించి, అతని గెడ్డం క్షౌరం చేసిన తర్వాత- ఆతన్ని చూసిన స్త్రీలు- జాలినీ ఉద్వేగాన్నీ అణుచుకోలేకపోయారు. అతన్ని నేల మీద ఈడ్చి మరీ తీసుకురావలసి వచ్చిందే అనే దుస్థితిని తల్చుకొని, కుమిలి కుమిలి వాపోయేరు ఆడవాళ్లంతా. అప్పుడు, వాళ్లకి అనిపించింది- అంతటి మహాకాయం వల్ల అతగాడు ఎన్ని అవస్థలు పడివుంటాడోనని. చనిపోయేక కూడా అతన్ని ఈ మహాకాయం ఇబ్బందికి గురి చేస్తోందే!

అతగాడు బతికి వున్నపుడు ఎలా ప్రవర్తించి వుంటాడూ అన్నది ఊహించసాగేరు. తలుపులు, ద్వారాలు దాటడానికి అడ్డుగా తిరిగి వెళ్లవలసిన స్థితి ఎదురై వుంటుంది. దూలాలకి తగిలి తల చాలాసార్లు బొప్పికట్టి వుండాలి. ఎవర్నేనా చూడ్డానికి వెళితే, కూర్చోడానికి తగిన కుర్చీ దొరక్క, నిలబడే వుండవలసిన స్థితి ఎదురై వుంటుంది. సముద్ర సింహంలా తన పెద్ద పెద్ద చేతుల్ని నలుపుకుంటూ నిలబడ్డం- తను వెళ్లిన ఆ ఇంటి గృహిణి అతన్ని కూర్చోబెట్టడానికి తగిన కుర్చీనో, బల్లో దొరక్క, విలవిలలాడిపోవడం, బాగా బలమైంది అనుకున్న ఓ కుర్చీని తెచ్చి, 'Esteaban దయచేసి దీన్లో కూర్చోండి' అని భయపడిపోతూ అనడం, అతగాడు గోడకి చేరబడి, నవ్వుతూ, 'పర్వాలేదమ్మా, అనవసరంగా ఆందోళన పడకండి, నాకిలా వుంటేనే బాగుంటుంది' అని అనడం, ఆ కుర్చీ మీద కూర్చుంటే, అది కాస్తా విరిగిపోతే, పడవలసిన సిగ్గుని తప్పించుకోడానికి 'ఫర్వాలేదమ్మా, అనవసరంగా ఆందోళన పడకండి, నాకిలా వుంటేనే బావుంది' అని అనడం, 'Esteaban, వెళ్లిపోకండి, కాఫీ తయారయిందాకానేనా వుండండి' అన్నవాళ్లే, 'అబ్బ! ఆ రాక్షసుడు ఎలాగైతేనేం వెళ్లిపోయేడు బాబు- మనసు కుదుట పడింది, ఆ అందమైన మూర్ఖుడు వెళ్లిపోయాడు' అని అనుకొని వుంటారు.

తెల్లవారడానికి ఇంకా కొంచెం వ్యవధి వుంది. ఆ సమయంలో ఆ శవం చుట్టూ వున్నవారి భావాలు అలా సాగేయి.

సూర్యరశ్మి అతన్ని ఇబ్బంది పెట్టకుండా వుండడానికి అతని ముఖాన్ని ఒక చేతిరుమాలుతో కప్పేరు. అలా కప్పగానే- అతగాడు శాశ్వతంగా చనిపోయినవాడిలాగో, తమ మగాళ్లలాగే బొత్తిగా రక్షణ లేనివాడిలాగో అనిపించేడు. అలా అనిపించగానే, మొదటిసారిగా కన్నీళ్లు వచ్చి వాళ్ల మనస్సుల్ని బాధించేయి. ఒక చిన్న వయస్సామె ముందుగా దుఃఖించడం మొదలెట్టింది. దాంతో మిగిలినవాళ్లు కూడా, నిట్టూర్పుల స్థితిని దాటి, సన్నగా రోదించడం మొదలెట్టేరు. క్రమేపి ఏడుపులు ఎక్కువవుతున్నాయి. ఎంచేతంటే, అతగాడిప్పుడు వారికి నిజంగానే Esteaban అయి కూర్చున్నాడు. బొత్తిగా ఏ దిక్కు మొక్కు లేకపోయినా, ఎప్పుడూ మహా ప్రశాంతంగా వుండి, అందరికీ హితాన్ని చేకూర్చాలని చూసే వ్యక్తి పేరు Esteaban,

మగాళ్లంతా గ్రామాలు తిరిగొచ్చి- మునిగి చనిపోయిన వ్యక్తి- చుట్టుపట్ల వున్న ఏ గ్రామానికీ చెందినవాడు కాదని చెప్పగానే, స్త్రీలందరికీ, దుఃఖం మధ్యనుండే ఒక రకమైన ఆనందం కూడా పుట్టుకువచ్చింది. 'భగవంతుడి దయ- ఇతగాడు మనవాడే' అని నిట్టూర్చేరు.

ఆడవాళ్లు చేస్తున్న ఈ ఆర్భాటమంతా ఉత్త తిక్క వ్యవహారంలా అనిపించింది మగాళ్లందరికి. రాత్రల్లా వాకబు చేస్తూ తిరిగేరేమో- బాగా అలసిపోయి వున్నారు. అందుకని వాళ్లు కోరుకుంటున్నదల్లా ఈ శవాన్ని ఎలాగో ఓలాగ తొందరగా ఒదుల్చుకుంటే చాలని. బాగా పొద్దెక్కిపోయి, సూర్యుడు బాధించకమునుపే- ఈ శవాన్ని ఒదిలించుకుంటే చాలన్నట్టుగా వుంది వాళ్ల వ్యవహారం. చిరిగిపోయిన తెరచాప గుడ్డలు, ఇంకా పూర్తిగా పాడైపోని తెడ్లు వుపయోగించి ఓ పాడె తయారుచేశారు. తాళ్లతోనీ, తీగలతోనీ కట్టి దాన్ని బంగా చేశారు. అతగాడి బరువైన శరీరాన్ని కొండల మీంచి సముద్రం దగ్గరకి చేర్చడానికి కావలసినంత బలంగా వుండాలని. ఏదేనా సరుకుల ఓడ తాళ్లకో, చుక్కానీకో కట్టేస్తే బాగుంటుందని కూడా అనుకున్నారు. అలా చేస్తే కళేబరం బాగా లోతుగా వున్న నీళ్లలో మునిగిపోతుంది. చేపలకి కళ్లు కనిపించవు అంత లోతున నీళ్లల్లో మునిగిపోయినవాడి గురించి జ్ఞాపకాలే మిగుల్తాయి. సముద్రపు అలలు మళ్లీ వాడి శవాన్ని ఒడ్డుకి కూడా తీసుకురావు. ఇలా సాగుతున్నాయి వాళ్ల ఆలోచనలు. అయితే, వాళ్లు తొందర పడుతున్న కొద్దీ, స్త్రీలు రకరకాలుగా కాలాన్ని వ్యర్థపుచ్చుతున్నారు. చెదరగొట్టబడిన కోడిపెట్టల్లాగ అటూఇటూ హడావిడిగా తిరిగేస్తున్నారు. తమ పక్షాల మీద సముద్రపు గవ్వల్ని అమర్చుకుంటున్నారు కొందరు.

సముద్రం మీదినుంచి గాలి వీచాలి అనే సూచననిచ్చే బొమ్మల్ని చనిపోయిన వ్యక్తి ఛాతి మీద అతికిస్తున్నారు కొందరు.

'ఆడవాళ్లు వెనక్కి వుండాలి', 'తోవలో అడ్డుగా నిలబడకండి తల్లుల్లారా', 'నన్ను తోసేస్తున్నారు- ఆ చచ్చిపోయిన వాడి మీద పడిపోయి వుండేవాడ్ని'- ఇలా రకరకాలుగా, ఎన్నిమార్లు ఆడవాళ్లని అదిలించినా, ఫలితం లేకపోతోంది. దాంతో సణుగుడు మొదలెట్టారు- ముక్కు మొఖం తెలియని అపరిచిత వ్యక్తి శవాన్ని సమాధి చేస్తున్నట్టు ఈ అలంకారాలన్నీ ఏమిటని.

'అతగాడికి ఎన్ని అలంకారాలు చేసినా, ఎన్ని మేకులు కొట్టినా, ఎన్ని సీసాల మంత్రజలం కుమ్మరించినా, షార్క్ చేపలు తినడం మానీవు కదా' అన్నారు మగాళ్లు.

కాని ఆడవాళ్లు మాత్రం- వాళ్ల వాళ్ళ పాత కాలపు అలంకారాలతో అతడ్ని అలంకరిస్తూనే వున్నారు.

హడావిడిగా అటూ యిటూ పరుగులు తీస్తూనే వున్నారు. పరుగుల్లో తడబడి తిరగబడిపోతూనే వున్నారు. కళ్లల్లో కనపరచలేని విషాదాన్ని నిట్టూర్పుల్లో వినిపిస్తూనే వున్నారు.

చివరికి విసిగిపోయి మగాళ్లంతా- 'సముద్రం మీంచి కొట్టుకువచ్చిన కళేబరానికి ఇంతలా సంస్కారాలు చెయ్యడం ఎప్పట్నుండీ మొదలైందేవిటి ముక్కు మొఖం తెలియని మునిగి చచ్చిన మనిషి- చచ్చి చల్లబడిపోయిన మాంసంముద్ద- దానికింత రాద్ధాంతమా?' అని గఁయ్‌మన్నారు.

దాంతో అహం దెబ్బతిన్న ఒక స్త్రీ చనిపోయిన వ్యక్తి ముఖాన్ని కప్పుతున్న రుమాల్ని తీసి పారేసింది. దాంతో అక్కడున్నవాళ్లంతా ఒక్కసారిగా వూపిరి సలపనట్లయిపోయేరు.

**మునిగిపోయిన వ్యక్తికి శవ సంస్కారాలు జరిపించేరు. పువ్వులు తీసుకురావడానికి పక్క గ్రామాలకి వెళ్లిన స్త్రీలు, ఆ గ్రామం స్త్రీలో కలిసి మరీ తిరిగొచ్చారు.పక్క గ్రామాల వాళ్లు ఈ విడ్డూరాన్ని నమ్మలేక స్వయంగా చూడాలని వచ్చేశారు. తీరా వాళ్లు ఈ చనిపోయిన వ్యక్తిని చూడగానే- మరికొంచెం పువ్వులు తెస్తే బావుంటుందని భావించి, మళ్లీ మళ్లీ వాళ్ల వాళ్ల గ్రామాలకి పరుగెత్తేరు.**

నిశ్చలంగా అతగాడు Esteaban అనిపించేసింది. ఆ పేరుని మరోమారు ఉచ్చరించి అందరికీ తెలియచెప్పవలసిన పన్లేదు Sir Walter Raleigh లాంటివాళ్లు చాలా మంది వుండి ఉండవచ్చునుగాక- కాని ప్రపంచంలో ఒకే ఒక Esteaban వుంటాడు. అతడే ఇతగాడు. చనిపోయిన తిమింగలంలా అక్కడ పడివున్నాడు- బూట్లు లేకుండా, కేవలం చిన్న పిల్లవాడికి సరిపోయేంత పేంటుతో, రాళ్లలా గట్టిపడిపోయిన గోళ్లతో, చేతి రముఆలు తొలగించగానే తెలిసిపోయింది అతగాడు ఎంత సిగ్గు పడుతున్నాడు అన్న సంగతి. అంత పెద్ద ఆకారం వుండడంగానీ, అంత పెద్ద బరువు వుండడంగానీ, అంత అందంగా వుండడంగానీ- ఇవేవీ అతని తప్పులు కావనీ, -యిలా జరుగుతుందని ముందుగానే తెలిసివుంటే, -యింతకంటే అనువైన జాగా చూస్కొని మరీ చనిపోయి వుండేవాడ్ననీ- నిజంగానే మెడకి లంగరు కట్టుకొని మరీ మునిగి చనిపోయి వుండేవాడ్ననీ- ఈ రకంగా చల్లని మాంసం ముద్దగా మిమ్మల్నందర్నీ యిబ్బంది పెట్టి వుండేవాడ్ని కాదనీ, అతగాడు చెప్తున్నట్టుగా అనిపించింది. అతడి ముఖంలో ఎంతటి నిజాయితీ కనిపించిందంటే-ఇలాటి వాటిని ఏమాత్రం విశ్వసించని మనుషులు కూడా- నిజాయితీతో వున్న Esteaban ముఖాన్ని చూసి గజగజ వణికేరు.

వీటన్నిటి ప్రభావం వల్ల- చివరకి కనీ వినీ ఎరగని రీతిలో- ఆ మునిగిపోయిన వ్యక్తికి శవ సంస్కారాలు జరిపించేరు. పువ్వులు తీసుకురావడానికి పక్క గ్రామాలకి వెళ్లిన స్త్రీలు, ఆ గ్రామం స్త్రీలో కలిసి మరీ తిరిగొచ్చారు.పక్క గ్రామాలవాళ్లు ఈ విడ్డూరాన్ని నమ్మలేక స్వయంగా చూడాలని వచ్చేశారు. తీరా వాళ్లు ఈ చనిపోయిన వ్యక్తిని చూడగానే- మరికొంచెం పువ్వులు తెస్తే బావుంటుందని భావించి, మళ్లీ మళ్లీ వాళ్ల వాళ్ల గ్రామాలకి పరుగెత్తేరు. అలా అలా ఎన్ని పూలు! ఎంతమంది మనుషులు! అంతమంది జనం- అసలు నడవడమే కష్టమైపోయింది. చివరి ఘడియల్లో- దిక్కు లేనివాడి మాదిరిగా, అతన్ని తిరిగి నీట్లో పడేయడానికి వాళ్లకి ఏమాత్రం మనస్కరించలేదు. అంచేత- చుట్టూ వున్న జనంలోంచి-

అతనికి ఒక మంచి తండ్రినీ, మంచి తల్లినీ ఎంపిక చేశారు. అంకుల్స్, ఆంటీలని ఎంపిక చేశారు. ఈ రకంగా అతని వల్ల- గ్రామంలో వున్న మనుషులంతా- ఒకరికొకరు బంధువులూ, చుట్టాలూ అయి కూర్చున్నారు. సముద్రంలో దూరంగా ఓడల్లో ప్రయాణం చేస్తున్న కొంతమంది నావికులు వీళ్ల ఏడుపులు విని మతి పోగొట్టుకున్నారు. మరికొంతమంది నావికులైతే, -ఈ ఏడుపులు Siren Sisters తాలూకా పాటలేమోనని భ్రమపడి,తమని తాము తాళ్లతో గట్టిగా బంధించేసుకున్నారు- ఎక్కడ సముద్రంలోకి దూకేస్తామోనని భయం వేసి, ఎత్తైన ఆ గుట్టల మీంచి అతగాడి శవాన్ని భుజాల మీద మోసి, సముద్రం దగ్గరికి తీసుకురావడానికి- పోటీలు పడ్డారు పురుషులంతా.

ఈ రకంగా అందరు కలిసి వెళుతుంటే, మొట్టమొదటిసారిగా, ఆ వూరి వాళ్లందరికీ వాళ్ల వీధులన్నీ నిర్మానుష్యం అయిపోయినట్లుగా అనిపించింది. వాళ్ల ఇళ్లముందున్న వాకిళ్లన్నీ నిస్సారంగా కనిపించేయి. తమ తమ ఊహాలన్నీ ఎంత పనికిమాలినవో అనిపించేసింది- ఈ చనిపోయిన వ్యక్తికి జరుగుతున్న ఘన సత్కారం ముందు. లంగరు లాంటిది ఏదీ కట్టకుండానే అతన్ని సముద్రంలో పడేశారు- అతను కావాలంటే తిరిగి రావచ్చు అన్నట్టుగా. అతన్ని సముద్రంలో పడవేస్తున్న దృశ్యాన్ని అందరూ ఊపిరి బిగబట్టి మరీ వీక్షించేరు అందరికీ అప్పుడనిపించింది- తామంతా ఇక పూర్వం వున్న మనుషులలాగ వుండలేమని. ఇకపైన తాము చేసే ప్రతి పనిలోనూ తేడా వుంటుందనిపించింది. వాళ్ల ఇళ్లకి యికపైన విశాలమైన తలుపులు, ఎత్తైన కప్పులు, గట్టిగా వుండే గచ్చులు వుంటాయి.

భవిష్యత్‌లో ఎవరూ కూడా 'ఆ పెద్ద మూర్ఖుడు చచ్చిపోయి రక్షించాడు బాబూ' అని భయపడుతూ, భయపడుతూ గుసగుసలాడుకోకూడదు. 'అమ్మయ్య, చనిపోయాడులే' అని ఎవరూ అనుకోలేదు. ఎంచేతనంటే, esteaban జ్ఞాపకార్థం ఇళ్లముందు భాగాల్ని అందమైన రంగులతో తీర్చిదిద్దాలని అంతా కలిసి నిర్ణయించేరు. రాళ్లని పగలగొట్టైనాసరే, నీరు పడేటట్టు చెయ్యాలని సంకల్పించేరు ఆ నీటి సాయంతో పూలచెట్లు పెంచాలి. పెద్ద పెద్ద ఓడల్లో వెళుతున్న వాళ్లంతా ఈ రాళ్ల మీద మొలిచిన పువ్వుల వాసనతో మేల్కొవాలి. ఆ ఓడ కెప్టెన్ తన గదిలోంచి- యూనిఫాం, మెడల్స్ లాంటి అలంకారాలతో మరీ బయటికి వచ్చి- వడ్డంతా కనిపిస్తున్న గులాబీ వనాన్ని చూపిస్తూ- తనకి తెలిసిన పధ్నాలుగు భాషల్లోనూ- 'చూడండక్కడ, గాలి ఎంత ప్రశాంతంగా వుందో! ఆ పువ్వుల మధ్యని గాలి నిద్ర పోతున్నట్టుగా లేదూ?

అక్కడ సూర్యుడు ఎంత చక్కగా ప్రకాశిస్తున్నాడో చూశారా? sun flowers ఏ దిక్కుకి తిరగాలో నిర్ణయించుకోలేకపోతున్నాయి. అవును,అక్కడే, అది Esteaban తాలూకా గ్రామం'అని అంటాడు.

(Magic Realism పేరు చెప్పగానె గుర్తు వచ్చే రచయిత Gabriel Garcia Marquez. అతను రచించిన One Hundred Years of Solitude ప్రపంచంలోని అతి గొప్ప నవలల్లో ఒకటి. మేజిక్ రియలిజమ్ టెక్నిక్ ఎలా వుంటుంది అనుకునే వాళ్లంతా ఈ నవలని చదివితే ఆ టెక్నిక్‌లో ఇమిడివున్న గొప్పతనం అన్ని రకాలుగానూ అవగాహన అవుతుంది. ఆ నవలని చదవడం శ్రమతో కూడుకున్న పని, అంత పెద్దనవలని చదవడానికి ఈ రోజుల్లో తీరిక ఎక్కడ అనుకునేవాళ్లు ఈ కథ- The Handsomest Drowned Man in the World- చదివితే చాలు, మేజిక్ రియలిజమ్ అన్నది ఎంత గొప్ప టెక్నిక్కో తెలుసుకోడానికి) •